# Dr V. S. KRISHNA GOVT. DEGREE AND PG COLLEGE (A)
# VISAKHAPATNAM
# DEPARTMENT OF BOTANY

## Activity: World Nature Conservation Day

**Group: All BZC Students** **Date: 28-07-2023**










The Department of Botany has organized World Nature Conservation Day on 28-07-2023. The Principal Dr. I Vijaya Babu garu, Botany In-Charge Dr. B. Chandramouli and faculty Dr. Swami Naidu, Dr. S. Padmavathi, Dr. V. Padmaja, Dr. AHD Pushpalatha and Dr. GRNS Sujatha were participated in the program and explained the importance of Nature and role of students to protect Nature. On this Occasion the all staff members of Botany and BZC students conducted a program called Vriksha Bandhan, which is a a Plant protection program by tying a thread around the each plant and adopted for protection.

Then a Rally was conducted to give awareness to the all groups of students and public.




ఈనాడు
epaper.eenadu.net

## పర్యావరణ పరిరక్షణకు కృషి



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ జగదీశ్వరరావు, విద్యార్థులు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: మాతృభూమిని రక్షించటంలో వనరుల పరిరక్షణ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఎస్‌వీవీపీ వి.ఎం.సి. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వరరావు అన్నారు. శుక్రవారం గ్రీన్‌క్లైమేట్ టీమ్ ఆధ్వర్యంలో ప్రకృతి వనరుల పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పండ్ల మొక్కలు నాటారు. ప్రకృతిని సంరక్షించటానికి, సహజ వనరులు ఆదా చేయటానికి, మన భవిష్యత్తు తరాలకు వనరుల క్షీణతను నివారించేందుకు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రీన్‌క్లైమేట్ టీమ్ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అడవులను పరిరక్షించాలని విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి.చంద్రమౌళి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ద్వారా మానవ మనుగడ సాధ్యమని ఆచార్య రాజగణపతి అన్నారు. బీచ్‌రోడ్డు జీవీపీ ఎంఎల్‌బీటీ పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణ సంస్థ ఇస్రే ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల్లో చైతన్యం పెంచడానికి విద్యా చైతన్య యాత్ర ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపల్ మధురవాణి, డి.గిరిధర్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో ప్లకార్డులు చూపుతున్న విద్యార్థులు

Date : 29/07/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 06

వార్త

## కృష్ణ ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం




విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ , పిజీ కళాశాలలో వృక్ష శ్రాస్త విభాగం ప్రపంచ ప్రకృతి సంరక్షణపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో భాగంగా వ్రిక్రబందనము అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు ప్రకృతి లోని ముఖ్య అంశాలైన అడవులు పరిరక్షణ తద్వారా రాబోయే తరాలకు ప్రకృతి పరిరో ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈకార్యక్రమంలో వృక్ష శ్రాస్తం విభాగాధిపతి డా.బి చంద్రమౌళి, ఇతర వృక్ష శాస్త్ర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

Date: 29/07/2023, Edition: Vishakapatnam(Vishakapatnam main), Page: 9
Source : https://epaper.vaartha.com/

సాక్షి

## ఘనంగా ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం



కృష్ణా కళాశాలలో ప్రకృతి సంరక్షణపై ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మద్దిలపాలెం: డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల వృక్ష శాస్త్ర విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రకృతిని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.చంద్రమౌళి, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date: 29/07/2023, Edition: Visakhapatnam (Visakhapatnam East), Page: 3
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ

## ప్రకృతి సంరక్షణపై అవగాహన




సిరిపురం, జూలై 28 (ప్రభ న్యూస్) : ప్రపంచ పకృతి సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ వి. ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ , పి. జీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ప్రపంచపకృతి సంరక్షణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రకృతి సంరక్షణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా వ్రిక్షబందనము మరియు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రన్సిపాల్ డా. ఐ. విజయ్ బాబు మాట్లాడుతూ ప్రకృతి లోని ముఖ్య అంశాలైన అడవులు, పరిరక్షణ తద్వారా రాబోయే తరాలకు ప్రకృతి పరిరక్ష ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. బి. చంద్రమౌళి ఇతర వృక్షశాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

29/07/2023 | Visakhapatnam | Page : 16
Source : https://epaper.prabhanews.com/